ఆ మాట వినగానే దేవకి ఏడిచిందిట.

ఏమైనా అప్పటి కప్పుడే టాక్సీ తెచ్చి దినకరు దేవకిని తన యింటికి తెచ్చేశాడు.

సరిగా మూడు నెల్లు తిరిగేలోపల దేవకి ఎంత మారి పోయిందో చెప్పలేను. మొహంలో ఎన్నడూ లేని కాంతి వచ్చింది. మనిషికి కొద్దిగా ఒళ్లు పెట్టింది. నడకలో వెనక ఎన్నడూ లేని చలాకీ కనిపించింది. వెనకటిలాగా కాకుండా దాదాపు రోజూ సినిమాలకో పార్కులకో దినకరువెంట షికార్లు వెళ్ళసాగింది. శ్రద్ధగా జుట్టుకూ ఒంటికీ పోషణ చేసుకుని అందమైన చీరలూ కట్టుకో సాగింది.

ఇదంతా చూసినమీదట ఒకనాడు దినకర్ నాతో తనూ దేవకీ పెళ్ళిచేసుకోబోతున్నట్టు చెబితే నా కాశ్చర్యం కలగలేదు. కాని ఒక్క అనుమానంమాత్రం నన్ను పీడించింది.

"అరే, దినకర్. నువు దేవకిని పెళ్ళిచేసుకోమని అడిగే అవకాశం ఎట్లు వచ్చింది?" అన్నాను. వాడూ శ్రద్ధగా కూచుని ఆలోచించి ఇంతకంటె మంచి భార్య దొరకదని తేల్చుకుని ఆమీదట మంచి ముహూర్తం చూసి దేవకితో, "నన్ను పెళ్ళాడుతావా?" అని అడిగి ఉంటాడని నేను ఎంతమాత్రమూ నమ్మలేకపోయినాను.

"అరే, ఏం చెప్పేది?...మాయింటికొచ్చిన రెండో నాడో, మూడోనాడో దేవకి సీరియస్‌గా నాకు కృతజ్ఞత చెప్పటానికి ప్రయత్నంచేసింది. పాపం, ఎన్నిసార్లు రిహార్సు చేసుకుందో గాని తీరా నోట సరిగా మాటలు రాలేదు. ఆ సందిగ్ధావస్థలో ఆమెకు అడ్డం తగలటం చాలా భూతదయగల పనిగా తోచింది. కాని ఎట్లా ఆపటం? ఏమీ తోచక చప్పున దగ్గిరికి లాక్కుని చాలాసేపు ముద్దుపెట్టుకున్నాను...అంతే! ఇక పెళ్ళాడక తప్పలేదు."

"పశ్చాత్తాప పడవుకద?"

"ఆ క్షణంలో ముద్దుపెట్టుకున్నందుకు పశ్చాత్తాప పడితే ఇక నేనేం మనిషిని?" అన్నాడు దినకరు.

దేవకి సుఖపడుతుందని నాకు తెలుసు.


"అశోకా ఆమ్లా తలనూనె"




దీనికి అనేక నకలు రకములు బయలుదేరినవి. "ఆమ్లాహేర్ ఆయిల్" అని పేరున్నవన్నీ యథార్థములయన—"అమలక, భృంగ" వగయిరా వనస్పతులతో సక్రమముగా తయారైనవని భ్రమింపవలదు.

ఈ యుద్ధపు రోజులలోకూడా మేము పట్టుదలగా శ్రమయైనను, వ్యయమైనను, అన్ని వస్తువులను సేకరించి సక్రమముగా తయారుచేయుచున్నాము. అపూర్వ వనస్పతులయొక్క ఉత్తమగుణమును దేశీయ అత్తరువుల సహజపరిమళమును పొంద గోరువారు ఆశోకా ఆమ్లా తలనూనెను గమనించి కొనవలెను.

పెద్ద బుడ్డి వెల రూ. 1-12-0. చిన్న బుడ్డి వెల రూ. 1-4-0.

విజయా కెమికల్ & టాయ్‌లెట్ వర్క్సు

ఎక్సుపర్టు పెర్‌ఫ్యూమర్సు, "రామవిలాస్" పెద్దవీధి, తిరువన్నామలై, (యస్. ఐ. ఆర్.)